# పత్రికా ప్రకటన

తేది.04.12.2017.

## "మహిళా మిత్ర" "మహిళా రక్షక్" ల ద్వారా పురోగతి సాధించిన విజయవాడ నగర పోలీస్ శాఖ

- **మహిళ మిత్ర ద్వారా 169 మంది భార్యా భర్తల సమస్యలు పరిష్కారం**
- **మహిళా రక్షక్ ద్వారా 1778 మంది ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్**

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేయాలనే ఉద్దేశంతో ది.13.04.2016న "మహిళా మిత్ర" పేరుతో ఒక ప్రత్యేక విభాగాన్ని అలాగే మహిళలు నిర్భయంగా, స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ది.25.01.2017న "మహిళా రక్షక్ బృందాలను" విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్రంలోనే ప్రథమంగా సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగాలు పనిచేస్తూ, మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి వారికి ఆత్మస్థైర్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగుతుంది.

మహిళల సమస్యలపై పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎన్.జి.ఓ.లు, మహిళా సంఘాల సభ్యులతో డివిజన్లు మరియు మండలాల వారిగా మరియు నగరస్థాయిలో ఈ మహిళా మిత్ర కమిటీలను ఏర్పాటు చేసి, మహిళలు సంఘంలో మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలను పరిగణలోకి తీసుకుని మహిళలను చైతన్యవంతులను చేయడం జరిగింది.

అలాగే ముఖ్యంగా వివిధ కారణాలు, సమస్యలు, మనస్పర్థల వలన కుటుంబ దగాలతో వచ్చే భార్యాభర్తలకు మహిళా మిత్ర ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి భార్యభర్తలు విడిపోకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో మొత్తం 219 మందికి గాను 169 మందిని ఈ విభాగంలో కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేసేందుకు మహిళా రక్షక్‌ల ద్వారా నగరంలో ఈవ్‌టీజింగ్ జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది.

*(మిగతా 2వ పేజీలో ....)*

పట్టుబడిన ఈవ్‌టీజర్‌లలో మార్పు తీసుకువచ్చేందుకు వాసవ్య మహిళా మండలిలో శ్రీమతి చెన్నుపాటి విధ్య గారి ఆధ్వర్యంలో మహిళా మండలి మరియు మహిళా మిత్ర సభ్యులతో కౌన్సిలింగ్ నిర్వహించి, వీరికి మహిళల యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతోంది. తద్వారా  నగరంలో ఈవ్‌టీజింగ్ అనే పదాలకు ఆస్కారం లేకుండా అరికట్టే దిశగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలు అదే విధంగా యువతులకు పోలీసు శాఖ రక్షణగా ఉండటం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.25.01.2017 నుండి ఇప్పటి వరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ ప్రదేశాలైన స్టెల్లా కళాశాల, పంట కాలువ రోడ్డు, ముస్తాబాద్ రోడ్డు, నున్న స్వర్ణ థియేటర్, ట్రెండ్ సెట్ ఎదురుగా, గన్నవరం సెంటర్, ఉయ్యూరు బస్టాండ్, పద్మావతి ఘాట్, స్వరాజ్య మైదానం,  రైల్వే డి.ఆర్.యమ్. కార్యాలయం, రైల్వే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, దేవీనగర్, కె.బి.యన్ కళాశాల, గాంధీహిల్ డౌన్, కె.ఎల్.రావు పార్క్, గాంధీ కాలేజ్, అప్సరా థియేటర్, వై.యస్.ఆర్ కాలనీ,  పంజా సెంటర్ చిట్టినగర్ వాగు సెంటర్, కంకిపాడు బస్టాప్, కృష్ణవేణి ఘాట్, సత్యనారాయణపురం, ఎ.కే.టి.పి.యం. పాఠశాల, శారధా కళాశాల, పవిత్ర సంగమం మరియు కొండపల్లి కిల్లా వద్ద మహిళలను వేధిస్తున్న మొత్తం 1778 మంది (నవంబర్ నెల వరకు) ఈవ్‌టీజర్లను మహిళా రక్షక్ బృందాలు అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో నగరంలోని ప్రజలు కూడా వారి వారి ఏరియాలో ఏక్కడైనా ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించడం వంటివి జరుగుతుంటే వారు డయల్ 100కు, ఉమెన్ & చైల్డ్ హెల్ప్‌లైన్ ఫోన్ నెం. 1091కు మరియు 4Th లయన్ యాప్ ద్వారా  సమాచారాన్ని అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కంట్రోల్ రూమ్ పోలీసులు వెంటనే  అక్కడ దగ్గర్లోని మహిళా రక్షక్ బృందాలకు తెలియజేయటం, మహిళా రక్షక్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

నాగరికత మరియు నేరరహిత సమాజ స్థాపననే ద్యేయంగా ప్రజలను బాగస్వాములుగా చేస్తూ , మహిళా మిత్ర మరియు మహిళా రక్షక్‌ల ద్వారా విజయవాడ నగర పోలీసు శాఖ పురోగతి సాధించే దిశగా ముందుకు వెళుతుంది.

-- xx --